సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## ఐప్యాక్ డ్రామాలు ప్రజలు నమ్మరు




- ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదు
- పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెరలేపాడు
- మంత్రి కొల్లు రవీంద్ర

**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఐప్యాక్ డ్రామాలు ప్రజలు నమ్మరని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి మంత్రి రవీంద్ర మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉండగా మిగతా 2లో...

# రాంకోకు నిబంధనలు వర్తించవా?

- 28న రాంకో విస్తరణకు ప్రజాభిప్రాయ సేకరణ
- అమలులో ఉన్న పోలీస్ యాక్ట్, ఎన్నికల కోడ్
- ఉపాధి దేవుడెరుగు.. కాలుష్యంతో ప్రజల ఉనికే ప్రశ్నార్థకమాయే...
- స్థానికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వక పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యలు
- కాలుష్యం వలన రోజురోజుకీ పెరిగిపోతున్న ఆరోగ్య సమస్యలు
- అక్రమార్జనకు కక్కుర్తిపడి ప్రభుత్వ నిబంధనలను పాటించని వైనం



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ఈనెల 28న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణకు ప్రజాభిప్రాయ సేకరణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు సమాచారం ఇచ్చిన విషయం విధితమే. ప్రస్తుతము జిల్లాలో పోలీస్ యాక్ట్, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేయాలని జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అధికారి అయినా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. పోలీస్ యాక్ట్, ఎన్నికల కోడ్‌ను తమకు అనుకూలంగా మార్చుకుని ప్రజల నుండి స్వేచ్ఛగా తన అభిప్రాయాన్ని చెప్పుకునే అవకాశాన్ని కల్పించకుండా అధికారుల ద్వారా పరిశ్రమల వారు ఈ ప్రాంతంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజలు కు ప్రతికూలంగా యాజమాన్యానికి అనుకూలంగా మార్చుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కనుక జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్నికల కోడ్, పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేసి స్వేచ్ఛాయుతమైన, ప్రశాంత వాతావరణంలో 2




సాంకేతిక పరిజ్ఞానంతోనే..

## నేరాలు అదుపు

ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

**పామర్రు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా నేరాలు అదుపు చేసేందుకు తగు చర్యలు చేపట్టామని ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్ కుమార్ తెలిపారు. పామర్రు సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసేందుకు శుక్రవారం ఆయన పామర్రు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేర నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మిగతా 2లో...

## ప్రతి ఇంటి దగ్గర చెత్తను సేకరించాలి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ 2



# హోటళ్ల స్వచ్ఛతా ప్రమాణాలకు గ్రీన్ లీఫ్ రేటింగ్

- లాడ్జిలు, ఇతర ఆతిథ్య సౌకర్యాలకూ ర్యాంకింగ్ వ్యవస్థ
- వన్ లీఫ్, త్రీ లీఫ్, ఫైవ్ లీఫ్ స్టేటస్ ఇచ్చేందుకు కార్యాచరణ
- డివిజన్, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** పర్యావరణ హిత స్వచ్ఛత, పారిశుద్ధ్యంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చే హోటళ్లు, లాడ్జిలు వంటివాటికి ప్రభుత్వం గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇవ్వనుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ సిస్టమ్ (ఎస్‌జీఎల్ఆర్ఎస్)పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆతిథ్య రంగం కీలకమైందని.. స్థానిక సమాజం, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుత పర్యాటకంలో భాగంగా ఆతిథ్య రంగంలో సురక్షిత పారిశుద్ధ్య నిర్వహణను ప్రోత్సహించేందుకు గ్రీన్ లీఫ్ రేటింగ్ వ్యవస్థను ఆవిష్కరించినట్లు వివరించారు. హోటళ్లు, లాడ్జీలు, హోమ్‌స్టేలు, ధర్మస్థలాలు తదితర ఆతిథ్య సౌకర్యాలకు గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని.. మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)


## హోటళ్ల స్వచ్ఛతా ప్రమాణాలకు గ్రీన్ లీఫ్ రేటింగ్

వన్ లీఫ్ రేటింగ్ పొందాలంటే ఘన వ్యర్థాలు, మానవ వ్యర్థాలు, మురుగు నీటి నిర్వహణలో 100–130 మార్కులు రావాలని, అదేవిధంగా త్రీ లీఫ్ రేటింగ్‌కు 130–180 మార్కులు, ఫైవ్ లీఫ్ రేటింగ్‌కు 180–200 మార్కులు సాధించాల్సి ఉంటుందని వివరించారు. రేటింగ్‌కు సిఫార్సు చేసేందుకు వీలుగా జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్ కన్వీనర్‌గా, జిల్లా పర్యాటక అధికారి సభ్య కార్యదర్శిగా కమిటీ ఉంటుందని, అదేవిధంగా డివిజన్ స్థాయిలో ఆర్‌డీవో ఛైర్మన్‌గా వెరిఫికేషన్ ఉప కమిటీ ఉంటుందని తెలిపారు. ముందుగా హోటళ్లు, లాడ్జీలు తదితరాలను స్వచ్ఛ భారత్ అభియాన్ (గ్రామీణ్) వెబ్‌సైట్ ద్వారా మ్యాపింగ్ చేయాల్సి ఉందని, ఆయా యాజమాన్యాలకు డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రేటింగ్ వ్యవస్థ గురించి వివరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయిలోనూ వర్క్‌షాప్‌లతో పాటు శిక్షణ కార్యక్రమాలపైనా దృష్టిసారించాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కనీసం వెయ్యి ఆతిథ్య లొకేషన్లకు ర్యాంకింగ్స్ ఇవ్వాల్సి ఉందని.. ఈ నేపథ్యంలో జిల్లాస్థాయిలో ర్యాంకింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ రేటింగ్స్ వల్ల పర్యాటకులతో పాటు ఆయా హోటళ్ల యాజమాన్యాలకు ప్రయోజనం ఉంటుందని.. అమరావతికి గేట్ వే వంటి విజయవాడలో ఎక్కువ హోటళ్లు, లాడ్జిలు మంచి గ్రీన్ లీఫ్ రేటింగ్ సాధించి, పర్యాటకం పరంగా, ఆతిథ్యం పరంగా జిల్లాను ముందునిలిపేందుకు భాగస్వామ్య పక్షాలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, ఏపీ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్‌వీ స్వామి, ఏపీ టీడీసీ డివిజనల్ మేనేజర్ చైతన్య, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, గ్రామవార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీపీవో పి.లావణ్య కుమారి, జిల్లా టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధి టి.రవికుమార్, డీఎల్‌డీవోలు తదితరులు హాజరయ్యారు. విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.

## ప్రతి ఇంటి దగ్గర చెత్తను సేకరించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఇళ్ల వద్ద నుంచే నేరుగా తడి పొడి చెత్తను సేకరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. మండల పరిధిలోని లంకపల్లి గ్రామపంచాయతీలో తడి పొడి చెత్త సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల పనితీరును కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల వద్ద తడి పొడి చెత్తను వేరు చేసే విధానం కాకుండా ప్రజల వద్ద నుంచి సేకరించే సమయంలోనే గ్రీన్ అంబాసిడర్లు తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని సూచించారు. ప్రజలు తడి పొడి చెత్తను కలిపి ఇస్తే వారి ఇంటి వద్ద తారుబల్ల వేసి తడి పొడి చెత్తను ఎలా వేరు చేయాలో వారికి అవగాహన కల్పించి గ్రీన్ అంబాసిడర్లకు అందించేలా ప్రోత్సాహించాలన్నారు. మిగిలిపోయిన అన్నము, ఆకుకూరలు, కూరగాయలు, చీపుర్లు, పండ్లు, కొబ్బరి పీసు, టీ పొడి, పురుగులు, ఎండు, పచ్చ గడ్డి, తడి చెత్తగాను, ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగులు, కాగితాలు, ఇనుము, వాటర్ బాటిల్స్, లైట్లు, ఇతర పొడి చెత్త గాను గుర్తించేలా ప్రజలకు చెప్పి ఆ విధంగా తడి పొడి చెత్తలను వేరు వేరు చెత్త డబ్బాల్లో వేసేలా చూడాలన్నారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే పరిసరాల పరిశుభ్రత – స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ – స్వచ్ఛ దివాస్ సాధ్యమని జిల్లా కలెక్టర్ బాలాజీ అధికారులకు తెలిపారు. ఈఓపిఆర్, ఆర్డీ కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.నాగ నాంచారమ్మ, కె.పద్మారావు, ఎఫ్ఏ, వై.దుర్గా ప్రసాద్, గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రాలు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాస్ పథకం అక్షరాస్యతను పెంపొందిస్తోంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉల్లాస్ పథకం వయోజనులలో అక్షరాస్యత పెంపొందించడానికి ఎంతో ఉంటుందని వయోజన విద్య ఉపసంచాలకులు ఎండి హాజీ బాగ్ అన్నారు. వయోజన విద్యా అక్షరాస్యతా కేంద్ర సందర్శన లో భాగంగా టి.సి.యస్. బృందం తో కలిసి హాజీ బేగ్ బాపులపాడు మం దలం బొమ్ములూరు గ్రామములో నిర్వహించబడుచున్న రెండు అక్షరా స్యతా కేంద్రాలను టి.సి.ఎస్. మానిటరింగ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సభ్యులైన ఎం. రామకృష్ణ తేజ సాగర దత్తులతో కలిసి సందర్శించారు. ఈ పర్యటనలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టి.సి.ఎస్.) వారు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యత (ఫంక్షనల్ అక్షరాస్యత) కు సంబం ధిం చిన అంశాలపై శిక్షణ ఇవ్వడానికి అభివృద్ధి చేసి ఉచితముగా అందజేసిన ఇ-కంటెంట్లు వినియోగించి జరుగుతున్న అక్షరాస్యతా కార్యక్రమమును నిశితంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంలో వయోజన విద్య సహాయ ప్రాజెక్టు అధికారి వి. అజయ్ కుమార్ వాలంటీర్ టీచర్లు జి. అనంత లక్ష్మి, ఎస్. జ్యోతి, బాపులపాడు సి.సి. లు పాల్గొన్నారు.

# రాంకోకు నిబంధనలు వర్తించవా?

(మొదటిపేజీ తరువాయి)




ప్రజలు తమ స్వేచ్ఛ హక్కును, అభిప్రాయాన్ని తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**ఉపాధి దేవుడెరుగు.... పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం వలన ప్రజలు ఉనికే ప్రశ్నార్థకమాయే....**

పరిశ్రమలు వస్తే ఉపాధి వస్తుందని దానితో తమ పిల్లల భవిష్యత్తు చక్కగా ఉంటుందని ఆశతో పరిశ్రమల స్థాపన అనుమతుల కోసం కంపెనీ యాజమాన్యాలు ప్రభుత్వ అధికారుల సమక్షంలో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలలో ప్రజలు కంపెనీ స్థాపనకు వత్తాసు పలుకుతారు. కంపెనీ యాజమాన్యాలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తారు. కానీ కంపెనీ యాజమాన్యాలు మాత్రం నిర్వహణలో స్థానికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కేవలం ప్రజాప్రతినిధులకు కాంట్రాక్టులు ఇచ్చి ఉపాధి కల్పనలో మొండి చేయి చూపిస్తున్నారు. పట్టణానికి సమీపంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారు గతంలో నిర్వహించిన అనేక ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలలో అధికారుల సమక్షంలో స్థానికులకు ఉపాధిలో ఎక్కువ అవకాశం కల్పించడం జరుగుతుందని మోసపూరిత మాటలు చెప్పినప్పటికీ అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు యాజమాన్యాలపై తీసుకున్న చర్యలు శూన్యం. ఈ విధంగా ఈ ప్రాంతంలో ఉపాధి దేవుడెరుగు పరిశ్రమల నుంచే వచ్చే కాలుష్యం వలన ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు స్థానికులకు అవకాశాలు ఇస్తే నిరుద్యోగ సమస్య పూర్తిగా నిర్మూలిస్తుంది కానీ పరిశ్రమల వారు స్థానికులకు అవకాశం ఇవ్వకుండా వేరే రాష్ట్రాల వారికి అవకాశాలు ఇవ్వడంతో వారిని ప్రశ్నించేవారు లేకపోవడంతో వారి శ్రమను దోచుకొని అక్రమార్జనకు పాల్పడుతూ పరిశ్రమలు రోజురోజుకీ అభివృద్ధి చెందుతూ ఉన్నాయి. కానీ ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య మాత్రం రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను అమలుపరిచేలా చర్యలు తీసుకొని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే ఈ ప్రాంత పరిశ్రమల వలన వెదజల్లే కాలుష్యం నిర్మూలనకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

# ఐప్యాక్ డ్రామాలు ప్రజలు నమ్మరు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన తప్పులను ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదన్నారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపాడు. దళిత సోదరుని కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టరన్నారు. ప్రజలు గుడ్డలూడదీసి రోడ్డుమీద నిలబెట్టిన జగన్ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారు, ఎన్ని కల కోడ్ ఉందని అధికారులు చెప్పిన, రాజకీయ స్వార్థానికే మిర్చి యార్డ్కి వెళ్ళాడన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలను పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు. బూతులు మాట్లాడడానికైతే ఉద్యోగం అవసరం, ప్రజా సేవ చేయడానికి ఉద్యోగం కావాలా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ప్రజలకు జవాబుదారీగానే తాము పని చేస్తున్నమన్నారు. అవినీతి, అరాచకాలు, విధ్వంసంతో నాశనమైన కృష్ణాజిల్లా ఖ్యాతిని తిరిగి తీసుకొచ్చేందుకు మేమంతా కష్టపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఏపీ గ్రంథాలు చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన జిల్లా కన్వీనర్ బం డి రామకృష్ణ, నాయకులు దావులూరు సురేంద్రబాబు, బూరగడ్డ శ్రీకాంత్, పిన్నమనేని బాబి, లింగం ప్రసాద్, దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు అదుపు

(మొదటిపేజీ తరువాయి)



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జూదాలను అరికట్టేందుకు డ్రోన్ల వినియోగాన్ని పెంచామన్నారు. అంతేకాక గ్రామాల్లో మతపరమైన ఉత్సవాలు జరిగే సమయంలో కూడా ఎటువంటి నేరాలు, ఘర్షణలు జరగకుండా ఉండేందుకు డ్రోన్ ల వినియోగం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. రానున్న శివరాత్రికి తమ రేంజ్ పరిధిలో ఉన్న పంచారామాల్లో నుంచి నాలుగు క్షేత్రాల్లోనూ డ్రోన్ల ను వినియోగించనున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో ప్రత్యేకంగా యనమలకుదురు వంటి దేవాలయాల వద్ద కూడా డ్రోన్ లను వినియోగించేందుకు ఏర్పాటు చేశామన్నారు. అలాగే రేంజ్ పరిధిలో గంజాయి పై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామన్నారు. పామర్రు సర్కిల్ పరిధిలో కొందరు ఉత్తరాంధ్ర ప్రాంతానికి వెళ్లి మధ్యవర్తుల ద్వారా గంజాయిని సేకరించి ఇక్కడ విక్రయిస్తున్నారనే సమాచారం ఉందన్నారు. దీనిపై ఇప్పటికే ఈ ప్రాంతంలో పలువురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పట్టుకున్న గంజాయిని ధ్వంసం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గంజాయి కేసుల్లో అరెస్ట్ చేసిన వారిని కూడా విచారిస్తున్నామని వారి ద్వారా కూడా కొంత సమాచారం సేకరించి మధ్యవర్తులను, లను గంజాయి సరఫరాదారులను అరెస్ట్ చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. గత కొంతకాలంగా తాము చేస్తున్న దాడులతో ఇప్పటికే చాలావరకు గంజాయి విక్రయాలు తగ్గాయన్నారు. గత ఏడాది కాలంలో పామర్రు సర్కిల్ పరిధిలో నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. గత ఏడాది కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యంకి లో పాత కక్షల కారణంగా జరిగిన హత్యలు మినహా పెద్ద నేరాలు లేవన్నారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలను అరికట్టాలనే లక్ష్యంతో కళాశాలలు, పాఠశాలల్లో ప్రత్యేకంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేశామని వాటి ద్వారా విద్యార్థులను చైతన్య పరుస్తున్నామన్నారు. పలు ప్రాంతాల్లో కరెన్సీ జిరాక్స్ మిషన్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా నకిలీ నోట్లు ఉంచుతున్నారని వాటిపై ప్రత్యేక నిఘా పెట్టి వారిని కూడా అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కూడా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీ లోగా రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం కాగా తమ రేంజ్ పరిధిలోని ఆరు జిల్లాలలో 22వేల కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే 14వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని కూడా త్వరలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టామన్నారు. బాలికల వసతి గృహాలు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే షాపింగ్ మాల్స్, బంగారం దుకాణాలు వంటి చోట్ల ఆయా యజమానుల ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కాగా పామర్రు పోలీసు క్వార్టర్స్ కు సంబంధించిన స్థలం నిర్వీర్యంగా ఉందని విలేకరులు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని ఇప్పుడే ఎస్పీతో ఈ విషయం మాట్లాడాను అన్నారు. తమ శాఖకు సంబంధించిన ఆస్తులను పరిరక్షించడం తో పాటు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంప్లెక్స్ నిర్మాణం వంటి చర్యలు తీసుకొని వాటి ద్వారా వచ్చే ఆదాయం పోలీసు సంక్షేమానికి వినియోగిస్తామన్నారు. దీనిపై ఇప్పటికే ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. స్థానిక సర్కిల్ పరిధిలో పలువురు సిబ్బంది దీర్ఘకాలంగా ఒకచోట పనిచేస్తుండడంతో వారిపై ఉన్న ఆరోపణలను ఐజి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఎస్పీ పరిశీలిస్తారని సమాధానం దాటవేయడం గమనార్హం.

ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆర్. గంగాధరరావు, గుడివాడ డిఎస్పి వి.ధీరజ్ వినీల్, స్థానిక సిఐ వి.శుభాకర్, పామర్రు, కూచిపూడి ఎస్సైలు వి.రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, పామర్రు స్టేషన్ సిబ్బంది, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా ఐ జి అశోక్ కుమార్ పామర్రు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది చేసిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.

# శాసనసభ ప్రాంగణంలో ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి విగ్రహాన్ని ప్రతిష్టించాలి

## అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సభలో వక్తలు డిమాండ్





**విజయవాడ మేజర్ న్యూస్ :** క్రీ.శ. 575 సం.లోనే తెలుగుభాషను రాజభాషగా చేసి తొలి తెలుగు శాసనాన్ని చెక్కించిన రేనాటి చోళరాజు ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి శిలావిగ్రహాన్ని శాసనసభా ప్రాంగణంలో ప్రతిష్టింపచేయాలని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తొలి తెలుగు దివ్వె తెలుగు మూలాల అధ్యయన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సభలో పాల్గొన్న వక్తలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముందుగా సంఘ అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి జ్యోతి ప్రజ్వలనం చేసి తొలి తెలుగు శాసనకర్త నిలువెత్తు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీ.శ.6 నుండి 10వ శతాబ్దం వరకు తెలుగును రాజభాషగా కొనసాగించి తెలుగుభాషను అభివృద్ధి చేసిన రేనాటిచోళమహరాజుల చరిత్రను ఉన్నతవిద్యలో ఒక పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రతి ఏటా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం రోజున తొలి తెలుగు శాసనకర్త ధనంజయునికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నివాళులర్పించాలని కోరుతూ తొలి తెలుగు శాసనకర్తకు 'భారతరత్న' అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఆమె కోరారు. దేశంలోనే తొలిసారిగా 2025 ఏప్రిల్ 20వ తేదీన హైదరాబాద్ నగరంలో తెలుగు పుట్టుక - వ్యాప్తి గురించి మహాసభ ప్రపంచ చరిత్రలోనే తొలిసారిగా హైదరాబాద్ నగరంలో పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం 'తెలుగు భాష పుట్టుక - వ్యాప్తి' పేరు మీద తెనుగోళ్లు, తెలుగోళ్లు మహాసభ నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.ఎల్.ఎన్. రాజు తెలిపారు. ఈ మహాసభల్లో తెలుగు భాష పుట్టుక గురించి, తెలుగు భాషకు తెలుగు అనే పేరు ఎలా ఏర్పడిందని, ఆంధ్రకు ఆ పేరు ఎలా ఏర్పడిందని, తెలంగాణ పేరు ఎలా ఏర్పడిందని శాసన, గ్రంధ పూర్వక ఆధారాలతో తెలిజేస్తున్నామని ఈ విషయాల మీద ఇంత వరకు ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్న సంస్థలు గానీ, మేధావులు, విద్యావంతులు, శాసన పరిశోధకులు తెలుగు భాష గురించి పోరాడుతున్న మహానుభావులు ఎవ్వరూ ఏ సభల్లో కూడా తెలియజేయడం లేని కారణంగా ఈ మహాసభల్లో తొలిసారిగా తెలియజేస్తున్నాము. సీనియర్ జర్నలిస్ట్, తెలుగు భాషా పండితులు నమ్మిరాజు చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావిధానం ఇలానే కొనసాగితే ఈ ప్రభుత్వం తెలుగు దినపత్రిక, ప్రచార మాధ్యమాలు, చలనచిత్రాలు, కళలపై కూడా ప్రభావితం చెయ్యగలదని హెచ్చరించారు. తొలి తెలుగు శాసనాలని రాజు దంపతులు ఎంతో శ్రమకోర్చి వెలుగులోకి తీసుకురాగా, మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్. వెంకయ్యనాయుడు ఇటీవల ఎంతో శ్రద్ధతో కడపజిల్లాలో తొలి తెలుగు శాసనాలను సందర్శించి ఈ శాసనాలను బహుళ ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారని నిమ్మరాజు కొనియాడారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సంస్కార భారతి అధ్యక్షులు, ప్రముఖ రచయిత, దర్శకులు, 14 నంది అవార్డుల గ్రహీత డా. పి.వి.ఎన్. కృష్ణను రాజు, తులసి దంపతులు ఘనంగా సత్కరించారు. అనంతరం డా. పి.వి.ఎన్. కష్ణ తెలుగు భాషా పుట్టుక, ప్రాశస్త్యం పట్ల గేయాలాపన చేశారు. ఈ సభలో డా.వెలగ జోషి, డా. బి.ఆర్. అంబేద్కర్ దూరవిద్య కేంద్రం, ఆం.ప్ర., గోళ్ళ నారాయణరావు, అధ్యక్షులు, కామ్రేడ్ జి.ఆర్.కె. పోలవరపు సాంస్కృతిక సమితి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచర్ల జయరాజు, చింతా వెంకటేశ్వర్లు, చింతకాయల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. తొలితెలుగుదివ్వె ప్రధాన కార్యదర్శి ఎస్. ఉదయ భాస్కర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.



# పెడన బీజేపీ కన్వీనర్ కొండలరావు మృతి

## ఎమ్మెల్యే కాగితా నివాళులు

**కృత్తివెన్ను ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పెడన నియోజవర్గ కన్వీనర్ పడవల కొండలరావు గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. శుక్రవారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కొండలరావు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించేవారని కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారని మంచి నాయకుడిని కోల్పోయామని కాగిత పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, డిసీ వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు, బస్వాని బంగారు రాజు, కేదార్, బాల యేసు, దానయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా ఆరోగ్యం నా అలవాట్లపై అవగాహన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య భారతి అవగాహన కర్త ఎన్.బి కామేశ్వరి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారత విభాగ అధిపతి రత్నకుమారి ఆధ్వర్యంలో ఆరోగ్య భారతి మద్రాస్ వారి సహకారంతో 'నా ఆరోగ్యం నా అలవాట్లు 'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామేశ్వరి మాట్లాడుతూ నిత్యజీవితంలో మనం పాటించవలసిన ఆరోగ్య నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆచరించవలసిన విధివిధానాలు గురించి వివరించారు. అలాగే విద్యార్థులు జ్ఞాపకశక్తి కోసం, ఇక ఒత్తిడిని జయించడం కోసం అభ్యసించవలసిన యోగ ముద్రల గురించి వివరించారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు

## సీఐ శ్రీనివాస్



**గుడివాడ, మేజర్ న్యూస్:** నిషేధిత మాదక ద్రవ్యం అయిన గంజాయి అక్రమంగా కొనుగోలు చేసినా, అమ్మకాలు నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తప్పవని రూరల్ ఇన్చార్జి సి.ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. తాలుకా పోలీసు స్టేషన్లో ఎస్.ఐ చంటి బాబుతో కలసి రూరల్ ఇన్చార్జి సి.ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గురువారం తాలుకా ఎస్ఐకు వచ్చిన సమాచారం మేరకు రూరల్ మండలంలోని లింగవరం రోడ్డులో అక్రమంగా తరలిస్తున్న 1కేజీ 700 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్టు చెప్పారు. తహశీల్దార్ రామకోటేశ్వరరావు సమక్షంలో ముద్దాయిలైన సూర్య, పులివర్తి రోహిత్, బండి తంబిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. 4వ్యక్తి రాజా వెంకట్ తప్పించుకున్నట్లు తెలిపారు. వీరు గుడివాడ రైల్వేస్టేషన్ వద్ద షేక్ జానీ వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ గంజాయిని కళాశాల వద్ద విద్యార్థులకు అమ్మకాలు నిర్వహించేందుకు ఆటోలో వెళ్తుతుండగా అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గంజాయి అమ్మినా సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నందిగామ పట్టణంలో పట్టపగలు దొంగల హల్ చల్



**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** పట్టణంలో నెహ్రూ నగర్‌లో బండారు భోగేశ్వరరావు ఇంట్లో శుక్రవారం 11 గంటలకి బీసీ హాస్టల్ ఎదురుగా 2 ఇండ్లలో పట్టపగలే రెండు ఇళ్లల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు.తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు రెక్కీ నిర్వహించి లోపలికి ప్రవేశించి ఇనప రాడ్లతో తలుపులు పగలగొట్టి బంగారం నగదు చోరీకి గురి పాల్పడ్డారు.రెండు ఇళ్లల్లో ఇంటి యజమానులు లేని సమయంలో రెక్కీ నిర్వహించిన దొంగలు 50 గ్రాములు బంగారం 30 వేల నగదును చోరీకి పాల్పడినట్లుగా బాధితులు వాపోయారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలము వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు క్లూస్ టీమ్ ఆధారంగా ఆ ప్రాంతంలో ఉన్న సీసీ ఫుటేజ్ ని పరిశీలించారు. దొంగతనంతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారని పట్టణంలో అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా నిర్వహించాలని బాధితులు కోరుతున్నారు.

## పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్

# ప్రజారంజకమైన పేదల బడ్జెట్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ప్రతి జిల్లాలో యూనివర్సిటీ విద్యార్థులకు బడ్జెట్ పై అవగాహన కల్పించే దిశగా సదస్సులను ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైన పేదల బడ్జెట్ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష పరోక్ష పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వం యాభై ఎనిమిది వేల కోట్ల రూపాయలను అందించిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ మూడు లక్షల కోట్ల రూపాయలతో పారిశ్రామిక వాడల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా స్కిల్ హబ్లా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాల ద్వారా రాష్ట్రానికి ఆర్థిక సహకారాన్ని అందించడంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. మచిలీపట్నం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం హార్బర్ నిర్మాణం, మెడికల్ కాలేజీ ఏర్పాటు రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కోసం వందల కోట్ల రూపాయల నిధులను వెచ్చించడం జరిగిందని, పేదలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకు మంగళగిరి ప్రాంతంలో 1800 కోట్ల రూపాయలతో ఏఐమ్స్ హాస్పటల్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిని ఆరువరసల రహదారిగా నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని, కృష్ణాజిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందని తెలియజేశారు. శుక్రవారం కృష్ణ యూనివర్సిటీలో మేధావులు, విద్యార్థులతో మన రాష్ట్ర, దేశ బడ్జెట్ గురించి అవగాహన సదస్సులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా జనరల్ సెక్రెటరీ గాంధీ అంగడాల సతీష్ పోతిరెడ్డి కృష్ణ కాంత్ అయోధ్య రామయ్య, అభినందన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు



### ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు
## మొదటి ప్రాధాన్యత ఓటేయండి

**జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ**

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని సిద్దార్థ నగర్ పాలిక్లినికల్ రోడ్ లోని సిద్దార్థ ఫార్మాస్యూటికల్ కళాశాలలోని ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ ఓటర్లను శుక్రవారం సాయంత్రం జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ కలిసి కరపత్రాలు పంపిణీ చేసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటువేసినట్లే అన్నారు. పట్టభద్రులు ఓటువేసే సమయంలో పీడీ ఎఫ్ అభ్యర్థిగా నిలిచిన లక్ష్మణరావు వెనక వైకాపా ఉందన్న విషయం పట్ట భద్రులు గ్రహించి నిర్ణయం తీసుకోవాలని గద్దె అనురాధ కోరారు. వైసీపీ ముసుగు రాజకీయాల్ని ఛేధించాల్సిన సమయం వచ్చిందని, ఎమ్మెల్సీ ఎన్ని కల ద్వారానే అది నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. తాము ఎక్కడకు వెళ్ళి ఎవరిని కలిసినా ఆలపాటికే తమ మద్దతు అని పట్టభద్రులు, ఉపా ధ్యాయులు, ఉద్యోగులంతా చెబుతూ కూటమి వైపు సానుకూలంగా ఉండడం శుభపరిణామం అన్నారు.

### కూటమి ప్రభుత్వ అభ్యర్థి రాజేందర్‌కు భారీ మెజారిటీతో గెలిపించాలి



**గూడూరు, మేజర్ న్యూస్:** పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వ అభ్యర్థి రాజేందర్ కు భారీ మెజారిటీ తో గెలిపించాలని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పట్టభద్ర ఓటర్లను కోరారు. ఈ మేరకు గూడూరు మండలం ఆకుమర్రు, రాయవరం, గ్రామాలలో విస్తృతంగా పార్టీ నాయకులతో కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టా భద్రుల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు పట్టభద్రులు అండగ ఉండి భారీ మెజారిటీ అందించాలని ఓటర్లను కోరేమన్నారు. సాధారణ ఎన్నికల్లో కూటమికి ఏ విధంగా అయితే మెజారిటీ ఇచ్చారో పట్టభద్రుల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులకు,తదితరులు పాల్గొన్నారు.

### ఆలపాటిని గెలిపించాలంటూ వానపాములలో ప్రచారం



**పెదపారుపూడి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం వాన పాములలోని విశ్వభారతి వైస్ ఫుడ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తెలుగు దేశం నాయకులు కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చాణిక్య, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, చలసాని రమేష్ చౌదరి, జక్కా శ్రీనివాస రావు, చప్పిడి కిషోర్, దాలిపర్తి ప్రసాద్ తదితరులతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి అండగా ఉండాలి





### మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కాగిత

**పెడన, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టా భద్రుల ఎన్ని కల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు పట్టభద్రులు అండగా ఉండాలని మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఓటర్లను కోరారు. ఈ మేరకు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలోని పట్టభద్రులును ఓట్లు అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పెడన నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘు రామరాజు, పంచకర్ల సురేష్ మంత్రితో కలిసి పర్యటించారు. సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పదకొండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. సాధారణ ఎన్నికల్లో కూటమికీ ఏ విధంగా అయితే మెజారిటీ ఇచ్చారో పట్టభద్రుల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతు ఇవ్వాలని మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఓటర్లకు తెలిపారు. రాబోయే రోజుల్లో నూతన పరిశ్రమల ఏర్పాటు ద్వారా 20 లక్షల మందికీ పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు విజనరి నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, అధ్యాపక, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, మంచి పాలన అందిస్తున్న కూటమికీ అండగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు,మండల నాయకులు, పట్టణ నాయకులు, తదితరులు ఉన్నారు.

### ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి పనిచేస్తుంది..



**వీరులపాడు, జూన్ 21, మేజర్ న్యూస్:** మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామంలో శుక్రవారం నాడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), కూటమి నేతలతో కలిసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటును ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభ్యర్థించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైనది అధికారం చేపట్టిన 8 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన ధన్యవాదములు. అభివృద్ధి జరగాలన్న సంక్షేమ ఫలాలు సామాన్య ప్రజానీకానికి అందాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. ఈనెల 27వ తారీఖున జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును 1వ ప్రాధాన్యత ఓటుగా వేయవలసినదిగా కోరారు.



### ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ దేశం నాయకుల ప్రచారం

**పామర్రు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి కి పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ పామర్రు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం పామర్రు టౌన్ లో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సందర్శించి అక్కడ ఉపాధ్యాయులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. తమ అభ్యర్థి ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తమ అభ్యర్థి రాజాకు శాసనమండలిలో సభ్యత్వం కల్పించడం ద్వారా నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు తో పాటు ఉపాధ్యాయ నియమకాలకు కూడా మార్గం సుగమం అవుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, జన్ను శోభన్ బాబు లతో పాటు పలువురు నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలపాటి రాజాకు విద్యావంతులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు



**అవనిగడ్డ (కోడూరు) మేజర్ న్యూస్ :** ఆలపాటి రాజాకు విద్యావంతులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని నియో జకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శు క్రవారం మధ్యాహ్నం కోడూరులో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు మద్దతుగా వెంకట్రామ్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో పేరు ప్రతిష్టలు కలిగి న్యాయమూర్తిగా, విద్యాసంస్థల అధినేతగా అపార అనుభవం కలిగి, పలు మార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా విశిష్ట సేవలు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెద్దల సభలో ఉంటే ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు నేరుగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టిలోకి తీసుకెళ్లి పరిష్కారం చేసే అవకాశం ఉంటుందన్నారు. వైసీపీ పాలనలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను తిరిగి పట్టాలు ఎక్కించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ తోడైతే పటిష్టమైన విద్యా వ్యవస్థ ఏర్పడుతుందన్నారు. వైసీపీ హయాంలో మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించిన పట్టభద్రులు, ఉపాధ్యా యులు, విద్యావంతులు, ఉద్యోగులు సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా చూపించి కూటమి ప్రభుత్వానికి తిరుగులేని ఆధిక్యం ఇచ్చారన్నారు. తాజాగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోను విద్యావంతులు, పట్టభద్రులు, ఉపాధ్యా యులు తమ సంపూర్ణ మద్దతు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు అందించాలని, ప్రతి ఒక్కరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటికి వేసి ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ స్వతంత్రపురం జడ్పీ హైస్కూల్, కోట రాఘవయ్య విద్యాసంస్థలు, లక్ష్యాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, మారుతి కళాశాల, కోడూరు జిల్లా పరిషత్ హై స్కూలుతో పాటు పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఓట్లు అభ్యర్థించారు.

కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, జనసేన మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మండల నాయకులు ఉల్లి శేషగిరి, ముద్దినేని చంద్రరావు, దామెర్ల నారాయణ, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, నాయకులు యర్రంశెట్టి దామోదర్, కోట సుబ్బారావు, కడవకొల్లు రంగా, కొల్లి చినబాబు, గుడిసేవ సూర్యనారాయణ, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్, పూతబోయిన లక్ష్మణరావు, యలవర్తి వినోద్, పవన్, సనకా జగన్, తోట అశోక్, మల్ల వెంకటేశ్వరరావు, పూషడపు భాను, అడుసుమిల్లి రాము, కొక్కిలిగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల అభ్యున్నతకు ఆలపాటి కృషి



## ఎక్సైజ్, ప్రోహిబిషన్, గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** పట్టబుద్రుల అభ్యున్నతికు కృషి చేసే వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని ఎక్సైజ్, ప్రోహిబిషన్, గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఓటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా శుక్రవారం మండలంలో పెదతుమ్మిడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో మంత్రి కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పట్టభద్రుల భవిష్యత్తును కాపాడే వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని అటువంటి వ్యక్తికి మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన, ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి ఉద్యోగ భద్రతకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెడన నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామ కృష్ణంరాజు పెడన జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు, బండి రామకృష్ణ మోటమర్రి బాబా కూనపురెడ్డి వీరబాబు, ఆకునూరి రత్నకుమార్ భూపతి రమేష్ అంగర రంగనాథ్, మురాల నాగేశ్వరరావు( నాగు) అల్లం మధు, బొల్లా రవీంద్రనాథ్, ఠాగూర్, బొల్లా శ్రీనివాస రావు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరి మంచికోరే కూటమి ప్రభుత్వానికి మద్దతిద్దాం

## ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము గుడ్లవల్లేరులో విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, మండల టిడిపి శ్రేణులతో కలసి ఎంఎల్ఏ రాము గుడ్లవల్లేరు గ్రామంలోని 3, 4 వ వార్డులో ఇంటింటికి, వ్యాపార దుకాణాలు, బ్యాంకులు, హాస్పిటల్స్ వద్దకెళ్ళి పట్టభద్రులను కలసి గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఆలపాటి అన్నివిధాలా సహకరిస్తారని నిత్యం ప్రజా సంక్షేమానికి కృషిచేసే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎమ్మెల్సీ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఓట్లను అభ్యర్థించారు. అలాగే ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉప్పలపాటి వేణు గోపాలరావు డాక్టర్ జయశ్రీ దంపతులను కలసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి మద్దతుగా నిలవాలని, ఆలపాటి గెలుపుకు సహకరించాలంటూ ఎంఎల్ఏ రాము కోరారు. అదే సమయంలో 4వ వార్డులో దాణాఫ్యాక్టరీ రోడ్డులో చాలా మందికి ఇండ్ల స్థలాలు రాలేదని, అలాగేడ్రైనేజీలు, మంచినీటి కుళాయిలులేక యిబ్బందులు పడుతున్నామంటూ మహిళలు, ఆప్రాంత టిడిపి నాయకుడు రావాడ గోపాల్‌లు విన్నవించగా స్థలాలు మాత్రమే కాదని ఇండ్లు సైతం నిర్మించి యిస్తానని డ్రైనేజీలు, మంచినీటి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని ఎంఎల్ఏ రాము పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టానని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభ్యున్నతి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాము కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోఎంఎల్ఏ రాము వెంట టీడీపీ ప్రముఖులు చేకూరు జగన్మోహనరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, పోలవరపు వెంకట్రావు, పెన్నేరు రమేష్, గరికపాటి రాంబాబు, గరికపాటి వెంకటేశ్వర రావు, వల్లభనేని రంగబాబు, మురాల నరేష్, ప్రసాదు, సాయి, చిన్ని, జానీ, కోగంటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వస్త్రాలకు చిహ్నాం కో-ఆప్టెక్స్..







**విజయవాడ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు కో- ఆప్టెక్స్ చేనేత వస్త్రాలు చిహ్నమని, ఆప్కో, కో ఆప్టెక్స్ షోరూమ్‌లలో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాలను విక్రయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఆర్.గాంధీ అన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డులో ఆధునికీకరించిన కో -ఆప్టెక్స్ షోరూంను శుక్రవారం తమిళనాడు చేనేత జౌళి శాఖ మంత్రి ఆర్.గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో చేనేత వస్త్రాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తమిళనాడు ఆధ్వర్యంలోని కోఆప్టెక్స్ షోరూమ్‌లో ఆప్కో వస్త్రాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆప్కో షోరూమ్‌లో కోఆప్టెక్స్ వస్త్రాలు విక్రయించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఎంతోమంది చేనేత కళాకారులు యంత్రాలు వినియోగించకుండా తయారుచేస్తున్న చేనేత వస్త్రాలు వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారన్నారు. సాధారణ వస్త్రాలతో పోలిస్తే చేనేత వస్త్రాలు ముఖ్యంగా మహిళలు ధరించే చీరలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. మహిళల వస్త్రధారణలో వస్తున్న అధునాతన జీవనశైలి, అభిరుచులకు అనుగుణంగా కోఆప్టెక్స్ సైతం వస్త్రాల డిజైన్లలో మార్పులు చేస్తోందన్నారు. చేనేత వస్త్రాలను ప్రజలకు మరింత చెరువచేసేందుకు కో ఆప్టెక్స్-ఆప్కో ఫ్యాబ్రిక్స్ రెండు సంస్థలు మంత్రుల స్థాయిలో ఒక ఒప్పందం కూడా చేసుకున్నాయని తెలిపారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్. తమిళనాడు రాష్ట్రాలలో చేనేతరంగాన్ని ఉపాధిగా చేసుకుని ఎంతోమంది కార్మికులు జీవిస్తున్నారన్నారు. భారతదేశంలో కొన్ని శతాబ్దాలుగా చేనేత రంగం వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతోందన్నారు. చేనేత వస్త్రధారణ మహిళలకు ఎంతో హుందాగా ఉంటుందన్నారు. ఆధునికతరం మహిళల్లో సైతం చేనేత వస్త్రాలపై మక్కువ కలిగించేలా కో ఆప్టెక్స్ నిత్యనూతనమైన వస్త్రాలను రూపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, తమిళనాడు కో-ఆప్టెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ జాకబ్, చీఫ్ జనరల్ మేనేజర్ ఎ.పి.రవి, జనరల్ మేనేజర్ శంకర్, రీజనల్ మేనేజర్ సి.నాగరాజన్, షోరూమ్ మేనేజర్ పి.వేణు, కో- ఆప్టెక్స్ సిబ్బంది, చేనేత వస్త్రాభిమానులు పాల్గొన్నారు.

# ఆలపాటిని గెలిపించండి



## రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మీర్జా

**పామర్రు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** కూటమి తరపున శాసన మండలికి పోటీ చేస్తున్న ఆలపాటి రాజా సౌమ్యుడు, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మీర్జా మాజెద్ రాజా పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మొదటి ప్రాధాన్యత ఓటు ఆయనకు వేసి గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా కు మద్దతుగా కూటమి నాయకులు గ్రాడ్యుయేట్స్ అభివృద్ధిని గుర్తించి రాష్ట్ర అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నాయకత్వంలో ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# అలపాటి చట్టసభల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది: మంత్రి కొల్లు రవీంద్ర



**గుడివాడ, మేజర్ న్యూస్:** కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాని కాంక్షిస్తూ మంత్రి కొల్లు రవీంద్ర గుడివాడలో విస్తృత ప్రచారం చేపట్టారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ ఏపిఎస్బర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి మంత్రి రవీంద్ర విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులు కూటమి అభ్యర్థి అలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో చట్టసభలను ఏ విధంగా అహస్యం చేశారో మనమందరం చూసామని, అలపాటి రాజా లాంటి వ్యక్తులు చట్టసభలకు వెళ్తే ప్రజలకు మరింత మంచి జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుకుంట్ల కోటేశ్వరరావు, జిల్లా జనసేన పార్టీ కన్వీనర్ బండి రామకృష్ణ, బీజేపీ ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు, నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పిన్నమనేని బాబ్జి, ఉంట్యాల రాంబాబు, దాసే మురళి, దానేటి సన్యాసిరావు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# కూటమి నేతల విస్తృత ప్రచారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 27 వ తేదీన జరుగు శాసనమండలి ఎన్నికలలో కూటమి బలపర్చిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు తోనే అఖండ మెజారి టీ తో గెలిపించాలని అవనిగడ్డ మండలంలో కూటమి నాయకులందరూ, కోరారు శుక్రవారం ఉదయం నుండి శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ఎల్ఐసి ఆఫీస్, పోస్ట్ ఆఫీస్, కే డి సి సి బ్యాంక్, రిజిస్టర్ ఆఫీస్, ఎన్నారై స్కూల్, నవజీవన్ స్కూల్, స్కూల్స్ లో ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకున్న ఉపాధ్యాయులందరినీ,, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ, మీ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు.



## మాతృభాషపై మమకారం పెంచుకోవాలి

### జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాతృభాషపై ప్రతి ఒక్కరూ మమకారం పెంచుకోవాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ లోని తెలుగుతల్లి విగ్రహానికి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, మెప్మా డి ఆర్ డి ఓ ఇన్చార్జ్ పిడి సాయిబాబా, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయ ప్రసాద్, భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కే రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి ముదిగొండ శాస్త్రి తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం గీతాంజలి శర్మ మాట్లాడుతూ, ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషను వీడకూడదన్నారు భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగు భాషలో నిర్వహించాలన్నారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కార్యదర్శి ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ పాఠశాలలో తెలుగు భాష ప్రాధాన్యతపై విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కథారచత్రి మేరీ కృష్ణాబాయ్ ని జాయింట్ కలెక్టర్ శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ తదితరులు హాజరయ్యారు.

## అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు




అవనిగడ్డ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని తెలుగు విభాగ అధిపతి భాగ్యవేణి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బి.ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు భాష అభిమాని తెలుగు భాషా ప్రవీణులు చిలుకూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బంగ్లాదేశ్ విద్యార్థుల త్యాగాలను గుర్తుచేస్తూ యునెస్కో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించిన విధానాన్ని వివరించారు. తెలుగు భాషకే వన్నె తెచ్చిన అవధానం అసుకవిత ప్రాధాన్యత వివరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి మాట్లాడుతూ తెలుగు భాష వస్తేనే అన్ని భాషలు మనకు సులభంగా నేర్చుకోవచ్చున్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు మాట్లాడుతూ భాష మన సంస్కృతిలో భాగం అన్నారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పివి సంధ్య శ్రీ మాట్లాడుతూ ధారణ కలిగిన భాష ఆంధ్ర భాష అంటూ కలోజి భావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**పెడన, మేజర్ న్యూస్ :** స్థానిక చేవేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు భాష ఉత్సవాలలో భాగంగా చివర రోజున తెలుగు మాతృభాష దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు పొదిలి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు రవికుమార్ అధ్యక్షతన నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఆదేశాల ప్రకారం భాషోత్సవాలలో భాగంగా చివరి రోజున తెలుగు మాతృభాషా దినోత్సవం నిర్వహించామన్నారు. అందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల బోధన సామాగ్రిని చక్కగా తయారు చేశారన్నారు. విద్యార్థులు చక్కటి పద్యాలాపన, తెలుగు భాష ఔన్నత్యం తెలుపుతూ వ్యాసరచన, వక్తృత్వం నిర్వహించి బహుమతి ప్రధానం కూడా చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు భాష గొప్పదనం గురించి తెలుపుతూ నృత్యాభినయం, తెలుగు తల్లిగా కుందేటి జాహ్నవి వేషధారణ చూపరులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు బసవేశ్వరరావు, హిందీ ఉపాధ్యాయిని దుర్గ, ఆంగ్లోపాధ్యాయురాలు భానుశ్రీ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన భాషను ప్రేమిద్దాం భాషలన్నింటినీ గౌరవిద్దాం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ మాతృభాషా దినోత్సవ సందర్భంగా వెలుగు ఫౌండేషన్, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలుగుతల్లి విగ్రహానికి విశేషపూజలు జరిగాయి. కార్యక్రమంలో సాహితీ మిత్రులు అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు, వెలుగు ఫౌండేషన్ బాధ్యులు చందమామ బాబు, కంచనపల్లి కృష్ణమోహనరావు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య బాధ్యులు మడమల రాంబాబు, అప్పినేడి పోతరాజు, అనుముకొండ వెంకటేశ్వరరావు తదితరులు హాజరై మన మాతృభాషాభివృద్ధికి సమాలోచన చేశారు. లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి, అన్ని భాషల పరిరక్షణ ద్వారా ప్రపంచం మరింత మైత్రియుతంగా మారుతుంది. మన మాతృభాషను ప్రేమిద్దాం - అన్ని భాషలనూ గౌరవిద్దాం పరిరక్షిద్దాం.. కాపాడుకుందాం.. అంటూ పిలుపునిచ్చారు.

పెద్దిరాజు మాట్లాడుతూ మాతృభాషలో విద్యను అభ్యసిస్తే పిల్లలు ఏ ఇతర భాషనైనా చాలా త్వరగా నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మాతృభాష మన భావోద్వేగాలను వ్యక్తపరిచే ప్రధాన మాధ్యమం అని తెలియజేశారు. చందమామ బాబు మాట్లాడుతూ భాష ద్వారా మనం మన సంప్రదాయాలని నమ్మకాలని తరతరాలకు అందించగలం. మన భాషా సంపదను పెంపొందించేందుకు పుస్తకాలు చదవాలి కథలు కవితలు రచించాలి అన్నారు. మడమల రాంబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో మాట్లాడే భాషలను సంరక్షించేందుకు ప్రభుత్వం, అనేక సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మాతృభాషతో పాటు ఇతర భాషలను నేర్చుకుని ప్రపంచంతో అనుసంధానం కావాలన్నారు. అప్పినేడి పోతురాజు మాట్లాడుతూ 1952లో పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూని ఏకైక అధికారభాషగా ప్రకటించినప్పుడు బంగ్లాదేశ్ ప్రజలు తమ మాతృభాష బంగ్లాకు గుర్తింపు ఇవ్వాలని నిరసనలు చేపట్టిన నేపథ్యంలో ఢాకా నగరంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల జ్ఞాపకార్థం 1999లో ఫిబ్రవరి 21ని ప్రపంచ మాతృభాషా దినోత్సవంగా యునెస్కో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మచిలీపట్నంలో అనేక సాంస్కృతిక సాహితీ సంస్థలు మన తెలుగు భాషకు చేస్తున్న సేవలను, కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మైత్రీ వేణుకుమార్, ఆర్ వి వసంతరావు, వరుదు నిరంజన్ రావు, డి జగ్గారావు తదితరులు హాజరై అందరికీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**గుడివాడ, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని గుడివాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరిటి రామరావును పెద్దలు ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ కాలనీలోని చైతన్య భారతీ విద్యానికేతన్లో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో 1టౌన్ సిఐ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు భాష నేర్చుకున్న ప్రతి ఒక్కరూ ఇతర భాషల్లోనూ ప్రవీన్యులవు తున్నారన్నారు. ఈ సందర్భంగా శ్రీ వివేకానంద సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉరిటి రామారావుకు ఎంఆర్ నాగేశ్వరరావు సాహితి స్ఫూర్తి పురస్కారం 2025ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా సమితి అధ్యక్షులు ప్రసాద్, గుడివాడ వాకర్స్ అధ్యక్షులు దేవి సత్యనారాయణ, రచయిత్రి కైకాల సుమ, మహిళా వాకర్స్ అధ్యక్షురాలు దీవెన, కార్యదర్శి ప్రతిమ, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులులు బొగ్గరపు తిరుపతయ్య, చింతలూరి సత్య నారాయణ, ఎం.వీర శేఖర్ పామర్తి కేశవ రావు, పల్లపు అనిల్, ఆర్ట్స ప్రసాద్, కరణం దేవివరప్రసాద్, తాజేశ్వరరావు, ఉమా నాగేశ్వరరావు, శివకుమార్, వెంకటేశ్వరరావు, వెంకటసత్యం, ప్రిన్సిపల్ పివివి ఛానుశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్, సీట్ బెల్టు ధరిస్తే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వాహన చోదకులు హెల్మెట్, సీట్ బెల్టు ధరిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 జనవరి నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 90 రోడ్డు ప్రమాదాలు జరగడం, వాటిలో 41 మరణాలు సంభవించటం, 76 మంది గాయాలపాలవడం ఆందోళనకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించే విధంగా పోలీసులు కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులపై ఏఐ పవర్ సిసి టీవీల సాంకేతిక పరిజ్ఞానంతో అధిక వేగంతో వెళ్లే వాహనాలను గుర్తించడం, అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనచోదకులను గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, అట్టివారికి కఠినంగా జరిమానాలు విధించాలని సూచించారు. మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామంలోని విద్యార్థులు సమీపంలోని 216 జాతీయ రహదారిని దాటుకుని జాతీయ కళాశాలకు చేరుకునేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని, రహదారిపై అకస్మాత్తుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిష్కార మార్గాల కోసం రవాణా శాఖ, జాతీయ రహదారులు, పోలీసు అధికారులు ఉమ్మడి తనిఖీ నిర్వహించాలన్నారు. మచిలీపట్నం నగరంలో రహదారి వెంబడి ఏర్పాటు చేసిన శుభకార్యాలు, పుట్టినరోజు శుభాకాంక్షలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన బ్యానర్లు, ఫ్లెక్సీలు ఆ కార్యక్రమం ముగిసిన వెంటనే తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా నగరంలోని అన్ని పశువుల కొమ్ములకు రేడియం పెయింట్స్ వేయించాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా రాత్రి వేళల్లో వాహన చోదకులు వాటిని సులువుగా గుర్తించేందుకు అవకాశం ఉందన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ జంక్షన్ వద్ద గల ప్రధాన రహదారిపై వంగిపోయిన స్తంభాన్ని వెంటనే తొలగించాలని సూచించారు. అదేవిధంగా మూడు స్తంభాల సెంటరు నుంచి వచ్చే బైపాస్ రోడ్డులో వినాయకుడి గుడి సమీపంలో భారీ గుంటకు (పాట్ హోల్) మరమ్మతులు చేపట్టాలన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం మూడు రోజుల ముచ్చటగా కాకుండా నిత్యం ధరించేలా వాహన చోదకులకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 83 హిట్ అండ్ రన్ కేసులు నమోదు కాగా, వాటిలో 23 కేసులకు సంబంధించిన బాధితులకు నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. సమావేశంలో జిల్లా రవాణా అధికారి బి ఎస్ ఎస్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్ సిద్ధిక్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేష్, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ఠ, జాతీయ రహదారులు, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రంగన్నగూడెంలో కరెంటు వైర్ల దొంగల భీభత్సం







## ఆందోళనలో రైతాంగం

## సబ్ మెర్సిబుల్, కేబుల్ దొంగలను అరికట్టాలని కోరుతున్న ప్రజా ప్రతినిధులు

**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం, రంగన్నగూడెం, వీరవల్లి గ్రామ ఆయకట్టులో ఈ మధ్య కాలంలో 30 మంది రైతుల వ్యవసాయ పంపుసెట్లవద్ద ఉన్న సబ్ మెర్సిబుల్ కేబుళ్ళు వరుసగా దొంగిలించబడ్డాయి. ఇంతటితో ఆగకుండా రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుకు చెందిన వ్యవసాయ పంపుసెట్టు దగ్గర ఉన్న షెడ్డు తాళాలను అధునాతన పరికరాలతో కట్ చేసి షెడ్ లో ఉన్న రెండు తైవాన్ స్ప్రేయర్లు, సబ్ మెర్సిబుల్ కేబుల్ 300 మీటర్లు, పామాయిల్ తోటకు ఉపయోగించే 5 లీటర్ల 6 కలుపు మందు డబ్బాలు, పామాయిల్ గెలలు పొడిచే 4 అలుగులు మొత్తం లక్ష రూపాయల విలువ గల వస్తువులను ఎత్తుకెళ్ళి భీభత్సం సృష్టించి అదే రాత్రి గ్రామంలోని ఆళ్ళ శివశంకరరావు, పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్ వ్యవసాయ పంపుసెట్ల దగ్గర కూడా తాళాలు పగులగొట్టి కలుపు మందు డబ్బాలను సబ్ మెర్సిబుల్ కేబుళ్ళను దొంగలు ఎత్తుకెళ్ళారు. దీనితో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటనల మీద వీరవల్లి పోలీసులకు రైతులు వరుస ఫిర్యాదులు చేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదని రైతులు వాపోతున్నారు. దీనిమీద గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఎం.పి.సి. ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం రంగన్నగూడెం నుంచి మాట్లాడుతూ ఈ వరుస దొంగతనాల మీద కఠినమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో రంగన్నగూడెం, వీరవల్లి గ్రామాలతో పాటుగా ఏఒక్క గ్రామంలోనూ రైతులు నష్టపోకుండా చూడాలని, దొంగలబారి నుంచి రైతులను రక్షించాలని కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్, మచిలీపట్నం వారికి విజ్ఞప్తి చేశారు.

## నో పార్కింగ్ స్థలంలోనే పార్కింగ్




**కంచికచర్ల ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణ కార్లు, ద్విచక్రాల వాహనాలకు పార్కింగ్ స్థలంగా మారింది.దీంతో కార్యాలయాలకు పనుల పై వచ్చే ప్రజలకి ఇబ్బందులు తలెత్తు తున్నాయి.ఇది గమనించిన మండల పరిషత్ అధికారిని మండల పరిషత్ కార్యాలయ ఆవ రణలో నో పార్కింగ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీ ని ఎవరు పట్టించుకోకుండా కార్లు నిలుపుదల చేస్తున్నారు. అధికారులు, నాయకుల కార్లు మండల పరిషత్ కార్యాలయ ప్రధాన ద్వారం ఎదురుగా పార్కింగ్ చేయటం వలన కార్యాల యంలోకి పనులు నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం మర్చిపోయిన మండల పరిషత్ అధికారిని మండల పరిషత్ ఆవరణలో నో పార్కింగ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.ఒకప్పుడు మిలటరీ కాంపౌండ్‌గా ఉన్న మండల పరిషత్ కార్యాల య ఆవరణ ఇప్పుడు మండలంలో అన్ని కార్యాలయాల సముదాయ కేంద్రం గా మారింది. మండల పరిషత్ ఆవరణలో ఆర్డబ్ల్యూఎస్, తాసిల్దార్, ట్రెజరీ, ఎండిఓ, కేడీసీసీ బ్యాంక్, విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం, వెలుగు, ఎన్ఆర్ ఈజీఎస్, మండల విద్యాశాఖ కార్యాలయం, గ్రామ సచివాలయం, ఐసిడిఎస్ కార్యాలయం, అంగన్వాడి, రైతు భరోసా కేంద్రాలు ఇలా అన్ని కార్యాల యాలకు సముదాయంగా మారింది.కార్యాలయాల ఎదురుగా కార్లు, ద్విచక్రాలు వాహనాలు నిలుపుదల చేయడంతో ప్రజలు ఆయా కార్యాల యాలకు వెళ్లాలంటే నానా పాట్లు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## పాల ఉత్పత్తిదారుల సమావేశం



**రెడ్డిగూడెం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కూనవ రాజుపర్వ, ముచ్చునపల్లి గ్రామాలలో శుక్రవారం పాడి రైతు సంక్షేమం మ న మతం – అలుపెరగని సేవ మన అభిమతం అనే కార్యక్రమం లో కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులతో, పాల ఉత్పత్తి దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతులకు యూనియన్ వారు సబ్సిడీపై అందిస్తున్న సమీకృత పశు దాణా, మినరల్ మిక్చర్,కాల్షియం, నట్టల నివారణకు డి వార్మింగ్ వాడటం వలన పాలలో వెన్న శాతం పెరుగుట, సకాలంలో పశువులు యదకు వస్తాయని అలానే యూనియన్ ద్వారా అందిస్తున్నటువంటి, మేలు జాతి సెమెన్ ని ఉపయోగించు కోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచ్చిన పల్లి సంఘంలో 2023–2024 ఆర్థిక సంవత్సరానికి గాను వచ్చిన లాభం నుండి 1,20,763/-లను బోనస్ రూపేనా చైర్మన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పాడి రైతుల ఇళ్లకు వెళ్లి యాజమాన్య పద్ధతులలో పశుపోషణ దానికి యూనియన్ వారు అందిస్తున్న సహకారం వివరించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యులు నెక్కలపు వాణిశ్రీ, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లు ముక్కాల విజయలక్ష్మి, ఫీడ్ కమిటీ మెంబర్ పసంగులపాటి సూరయ్య,మరియు క్లస్టర్ మేనేజర్ టి.సాంబశివమూర్తి, సంఘం అధ్యక్షులు ఆముదాల సాంబశివరావు, కూనపు రాజు పర్వ సంఘ అధ్యక్షురాలు చింత అరుణ్ కుమారి, రేపూడి సంఘ అధ్యక్షులు రేగళ్ల వెంకట రెడ్డి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పెడన, మేజర్ న్యూస్:** మానవసేవే మాధవసేవ అనే చందంగా నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్యం, పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించాలనే సదుద్దేశంతో ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ (ఏఐడబ్ల్యు ఎఫ్)వారి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం గుంటూరు వారి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని రెండవ వార్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన మందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో బండారు ఆనంద్ ప్రసాద్ చేతుల మీదుగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను ఇచ్చి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చెయ్యడమే కాకుండా రానుపోను ఖర్చులకు ఆపరేషన్ అనంతరం ఉచిత కంటి అద్దాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 123 మంది పరీక్షలు చేపించుకున్నారు వారిలో 54 మందికి కంటికి శుక్లాల ఆపరేషన్ చేయించుకోవాల్సిందిగా కంటి నిపుణుల వైద్యులు డాక్టర్ షాఫాలి వైద్యులు సూచించారు. ఇందులో 17 మందిని శుక్రవారం ఉచితంగా బస్సులో ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం తీసుకువెళ్లారు. మిగిలిన వారిని రేపు



ఆదివారం రెండు గంటలకు ఉచిత బస్సులో తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కట్ట హేమ సుందర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు ఇనమాల శివరాం ప్రసాద్ ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆలిండియా బేవర్స్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు పిచ్చుక పని కుమార్ ప్రధాన కార్యదర్శి ఆకురాతి జనార్దన్ రావు కోశాధికారి తాళ్ల బాలాజీ దేవాంగ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊటుకూరి సుధీర్, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉప కోశాధికారి పుచ్చల వీరకోట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి దర్గాని దర్శించుకున్న ఎమ్మెల్యే సౌమ్య



**చందర్లపాడు, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** తోటరావుల పాడు గ్రామంలో శుక్రవా రం ఉదయం మౌలాలి నాగుల్ మీరా స్వామి వారి దర్గాలో ధ్వజస్తంభ పునర్ బల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రెటరీలతో మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి సమీక్ష



**నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌ మ్య ఆదేశాల మేరకు వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలతో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలో మిడ్ డే మీల్స్‌ను వారానికి రెండుసార్లు తప్పనిసరిగా పర్యవేక్షించవలసిందిగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికా హారం అందించవలసిందిగా ఆదేశించారు. పాఠశాల ఆవరణ, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని, సచివాలయంలో ఉన్న సేవల గురించి ప్రజలకు తెలియచేసి వారు ఇచ్చిన అర్జీలను వెంటనే కన్సల్ డిపార్ట్మెంటుకు పంపించి సమస్యలను పరిష్కరించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు వసంత సన్మానం



**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** జాతీయ మెరిట్ స్కాల ర్షిప్ ఎన్ ఎం ఎం ఎస్ కి ఎంపిక కాబడిన వసంత జడ్.పి.హెచ్ విద్యార్థులను మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు శు క్రవారం నాడు ఘనంగా సన్మానించారు.పాఠశాలకు చెందిన 8 వ తరగతి చిన్నారులు బెల్లంకొండ జయ శ్రీలక్ష్మి, జినమోని వికాస్ కుమార్, యార్లగడ్డ భార్గవ్ ఎన్ఎంఎస్ ఉపకార వేతనానికి ఎంపిక అయినా వారిని వసంత నాగేశ్వరరావు ఆశీర్వదించి అభినందించారు.విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన దరిమిలా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బండారు లక్ష్మీనారా యణ, ఎస్ఎంసి చైర్మన్ బెల్లంకొండ అమరయ్య, గ్రామ పెద్దలు తొగటి హనుమయ్య, ముద్దుకూరు రామారావు తదితరులు పాల్గొన్నారు..

## వైసీపీ ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగ అధ్యక్షునిగా తంగెళ్లమూడి



**కంచికచర్ల ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకంలో భాగంగా కంచికచర్ల మండలం గొట్టు ముక్కల గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ నాయకులు తంగెళ్ళమూడి రామారావును చేనేత విభాగ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం వారు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన తంగెళ్ళమూడి పార్టీ కోసం విశేష కృషి చేశారు. తన నియామకానికి కృషి చేసిన నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కు, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ కు తంగెళ్ళమూడి తన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో చేస్తానని తంగెళ్ళమూడి రామారావు ఈ సందర్భంగా తెలిపారు. చేనేత విభాగ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన తంగెళ్ళమూడి రామారావుని పలువురు అభినందించారు.

# స్పోర్ట్స్ వైపు ప్రోత్సహంతో స్కిల్స్ పెంపొందించగలం







## శ్రీ చైతన్య ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి



**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో ప్రీప్రైమరి, ప్రైమరి విద్యార్థులకు "స్పోర్ట్స్ డే" ఘనంగా నిర్వహించి, ఆటల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు ఆటలతో పాటు, టీమ్ స్పిరిట్, పోటీతత్వం, మనోవికాసాన్ని పెంపొందించడం, మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు, గెలుపు ఓటములకు అతీతంగా పోటీ తత్వం కలిగించడం, వివిధ అంశాలపై ఫోకస్ మెయింటైన్ చేయగలిగేలా పిల్లలను స్పోర్ట్స్ వైపు ప్రోత్సహించడం వల్ల స్కిల్స్ పెంపొందించుకుంటారు. మిగతా పిల్లలతో ఇంటరాక్ట్ అవడం, పెరిగి పెద్దయిన తర్వాత మంచి పొజిషన్కు చేరుకుంటారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ ఎన్సీపీ మాస్టర్ లైఫ్ కోచ్ జి.హైమవతి మాట్లాడుతూ పిల్లలకు నేర్పించే విధానంలోనే వారిలోని నైపుణ్యాలను పెంపొందించగలము. పిల్లలకు మొదటి గురువు తల్లి ద్వారా, ఆటల ద్వారా, గురువుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించగలం అన్నారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ స్థానంలో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. వారిలోని కళానైపుణ్యాలను నృత్య ప్రదర్శనల ద్వారా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.జియం యం.మురళి కృష్ణ, ఆర్ఐ జె.రాజేష్ బాబు, అకడమిక్ జోనల్లో వెంకటలక్ష్మి, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** హెచ్.బి కాలనీలో గల డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఐరన్ యార్డ్, ఎట్కిన్సన్ స్కూల్ రోడ్, ఊర్మిళ సుబ్బారావు రోడ్, జోజి నగర్, గొల్లపూడి బైపాస్ రోడ్, సితార రోడ్, హెచ్ బి కాలనీ, సివిఆర్ ఫ్లైఓవర్, న్యూ భగత్ సింగ్ నగర్, బ్రహ్మయ్య స్ట్రీట్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెచ్ బి కాలనీ లోగల డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ సత్వరమే మరమ్మతులు చేయించి, త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిత్యం సైడ్ డ్రైనలను పరిశుభ్రపరుస్తుండాలని, ఖాళీ స్థలాలలో ఎటువంటి వ్యర్థాలు నీటి నిల్వలు ఉండరాదని, కల్వర్టు పాడై పోయినవన్నీ మరమ్మతులు చేయించాలని అధికాలను ఆదేశించారు. ఔట్ ఫాల్ డ్రైన్లను పరిశీలించి ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ ప్రక్రియను చేస్తూ ఉండాలని అవసరమైన చోట రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. హెచ్ బి కాలనీ లోని అన్నా క్యాంటీన్ ను పరిశీలించి, క్యాంటీన్లో గల మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు ఆఫీసర్ పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమతులు ఉండరాదని, తాగునీటి సరఫరా నిరంతరం ఉండేటట్టు చూసుకోవాలి వాడుక నీటిలో ఎటువంటి లీకేజీలు ఉండరాదని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తుండాలని అన్నా క్యాంటీన్లలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, శానిటరీ సూపర్వైజర్లు శివ రాంప్రసాద్, ఓబేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలో 'అల్లూరి' వారిదే అగ్రస్థానం







## ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు

## అల్లూరి భానుప్రకాష్ వర్మ, అన్నపూర్ణమ్మ దంపతులకు అర్చకుల ఆశీర్వచనం

**అమరావతి మేజర్ న్యూస్ :** కోటీశ్వరులు అయినంతమాత్రాన దాన గుణం ఉండదు. అయితే పది మందికి అన్నదానం చేసే అన్నపూర్ణమ్మ, త్యాగానికి ధాతృత్వానికి మారు పేరుగా వున్న అల్లూరి భాను ప్రకాష్ వర్మ, వారి కుమారుడు సీతారామరాజు భక్తులకు సుపరిచితులు. అల్లూరి భాను ప్రకాష్ వర్మ, ఆయన సతీమణి పలు దేవాలయాలలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తు న్నారు. హైదరాబాదులోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లి ఖార్జున స్వామి వారి ఆలయంలో వారు అర్చకులకు రెండంతస్తుల భవనం నిర్మించారు. అలాగే హైదరాబాదులో పలు చోట్ల వారు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కృష్ణాజిల్లా బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లి దేవాలయానికి వీరు ఉభయ దాతలు. గోదావరి జిల్లాకు చెందిన వీరి కుటుంబం హైదరాబాదులో నివాసం ఉంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వారు నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయాలను దర్శించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవ కులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు అల్లూరి భాను ప్రకాష్ వర్మ ఆయన సతీమణి అన్నపూర్ణమ్మ, ఆమె సోదరి పద్మని శాలువాలతో సత్కరించారు. వారి కుటుంబం ఆధ్యాత్మిక సేవలో తరిస్తున్నారని వారికి ఎల్లవేళలా పరమేశ్వ రుని, రేణుకా ఎల్లమ్మ తల్లి, బంటుమిల్లి కనక దుర్గమ్మ తల్లి అనుగ్రహం ఎల్లవేళలా వుండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పరమేశ్వరునికి జరుగు అభిషేకాలు, శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణానికి హాజరు కావాల్సిందిగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ వారిని కోరారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం అర్చకులు రాజేశ్వర్, సత్యనారాయణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.



## వైభవంగా అభయ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుదిమెళ్ల దిలీప్ కుమార్ ఆచార్యుల సమక్షంలో ఉదయం స్వామివారి పంచామృత అభిషేకం, నవరసాభిషేకం, సింధూరాభిషేకం, పుష్పాభిషేకాలు వేడుకగా జరిగాయి. అనంతరం గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, ఆంజనేయ హోమం, శాంతి హోమం వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం లక్ష తమలపాకులతో సహస్రనామ గంధ సింధూర పూజ నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ వేడుకల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకట్రావును ఆలయ కమిటీ, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.

## 3 రాజధానుల కేసులో కోర్టుకు గిడ్డంగుల సంస్థ చైర్మన్



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దు అనే కార్య క్రమంలో ఉద్యమం చేసిన కేసులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు శుక్రవారం కోర్టులో హాజరయ్యారు. గుడివాడ న్యాయస్థానానికి ఈ కేసులో స్థానిక టిడిపి నాయకులతో పాటు గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా హాజరయ్యారు.

## అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి పర్యవేక్షణలో మూడవ శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసన, గర్భిణీలకు ప్రభుత్వం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సూపర్వైజర్లు వెంకట్రావమ్మ, కరుణ, తారాబి, అంగన్వాడి వర్కర్లు సరళ, శ్రీలక్ష్మి, బేగం, హనీషా పిల్లతల్లులు గర్భిణీలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999